WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 75 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 97009 59506


## డీఆర్‌డీఓ మరో ఘనత

- 'కుశ' క్షిపణి ప్రయోగం విజయవంతం
- విజయవంతంగా 'కుశ' క్షిపణి తొలి ప్రయోగం
- ఒడిశా తీరంలో పరీక్ష నిర్వహించిన డీఆర్‌డీఓ
- సుదూర గగనతల లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం
- రక్షణ రంగంలో ఇదొక మైలురాయి అన్న రాజ్‌నాథ్ సింగ్
- విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని వెల్లడి



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..
- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ






### ప్రపంచ అనిశ్చితుల మధ్యా భారత్ బలంగా ముందుకు సాగుతోంది

- వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్న ఆర్‌బీఐ
- జూన్ వరకు ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగినట్లు వెల్లడి

## సర్ పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర



- గ్రామాల్లో దళితులు, గిరిజనుల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నం
- ఓటు పోతే సంక్షేమ పథకాలకు కూడా ఇబ్బందులు
- ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆరే.. మీడియాతో సీఎం చిట్‌చాట్
- జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజుది?
- ఏ రాజుకు గ్లోబరీనా సంస్థతో సంబంధం?
- నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి 'కో ఎంప్ట్'గా పేరు మార్చుకున్న నాటి గ్లోబరీనా సంస్థ

హైదరాబాద్

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-సర్) పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'సర్' పేరుకే ప్రక్షాళన అని, కాంగ్రెస్ ఓట్ల తొలగింపే టార్గెట్ అని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా దళితులు, గిరిజనుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు కోల్పోతే సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేశ్‌కుమార్ నగరంలో - మిగతా3లో



## రైతులు వరి సాగుపై పునరాలోచించాలి

- తెలంగాణలో ఎల్-నినోపై మంత్రి కీలక ప్రకటన
- వచ్చే నెలల్లోనూ ఎల్-నినో ప్రభావం కొనసాగుతుంది..
- 23 జిల్లాల్లో లోటు వర్షపాతం.. బోరుబావుల కింద కూడా వరి సాగు చేయవద్దు
- విత్తనాలు, రుణాలు, డ్రిప్ పరికరాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశం
- ఎల్-నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



## సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!

- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై క్లారిటీ ఇవ్వని కేంద్రం
- అంతర్జాతీయ ధరలు పెరిగినా రూ.942కే గృహ ఎల్పీజీ సిలిండర్
- 14.2 కిలోల సిలిండర్‌పై జూన్‌లో రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ

## హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్

- నియో-నాజీలకు యాత్రాస్థలంగా మారకుండా నిరోధించడమే లక్ష్యం
- 20 మిలియన్ యూరోల భారీ వ్యయంతో భవనం పునరుద్ధరణ
- ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందనలు, హక్కుల సంఘాల విమర్శలు
- చరిత్రను మరుగునపరిచే ప్రయత్నమంటూ పలువురి ఆరోపణ




## బీజేపీ పతనానికి నాంది



- గ్లోబ్ ఏరినా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ
- సీఎం రేవంత్‌రెడ్డికి లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- క్షమాపణ చెప్పాలని లేదంటే రుజువు చేయాలని డిమాండ్?
- రేవంత్‌రెడ్డికి పరువు నష్టం కేసు లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- ఆధారాలు లేకుండా మాట్లాడారని సీఎంపై పరువునష్టం పిటిషన్

హైదరాబాద్

గ్లోబరీనా తన బినామీ సంస్థ అంటూ వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లీగల్ నోటీసులు పంపినట్లు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి సమాధానం ఇవ్వకపోతే న్యాయపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. గ్లోబరీనా సంస్థపై తనపై సీబీఐ, సీఐడీ, ఎఫ్?బీఐతో విచారణ చేయిస్తే తాను సంపూర్ణంగా సహకరిస్తానని సంస్థ తనదేనని నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. లేదంటే సీఎంకు తనకు లైడిటెక్టర్ కూడా సిద్ధమేనన్నారు. ఒకవేళ సంస్థ తనదే అయితే మరి రేవంత్ సర్కారు గ్లోబరీనాతో ఎందుకు ఒప్పందం చేసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. - మిగతా3లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ
- తదుపరి చర్చలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్
- కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చలు సమయం వృథా చేశాయని ఆరోపణ
- సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించాలని సీజేపీ విజ్ఞప్తి
- ప్రధాన్ అసమర్థత వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శలు

## అంబాసిడర్ కార్‌లా మారొద్దు



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలి
- బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు
- ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలి
- ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఖమ్మం

మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ కాని అంబాసిడర్ కారు కనుమరుగయ్యిందని సింగరేణి అలా కాకూడదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-2 గనుల పరిశీలన సందర్భంగా బొగ్గు నాణ్యతపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలని సూచించారు. బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణతో పాటు ఖనిజ బ్లాకుల వేలాల్లో పోటీ పడాలని సూచించారు. ప్రైవేట్ సంస్థలు, దిగుమతి బొగ్గు పోటీని ఎదుర్కోవాలంటే తక్కువ వ్యయంతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త కోల్ బ్లాకుల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# గోపీనగర్ అంగన్‌వాడీ వద్ద పొంగిపొర్లుతున్న మురుగు నీరు... అధికారుల నిర్లక్ష్యమేనా?

చిన్నారులు, గర్భిణీల ఆరోగ్యంపై ఆందోళన

**దుర్వాసనతో పాటు దోమలు, ఈగల బెడద**

**వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జులై 23**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపీనగర్ అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో మురుగునీరు పొంగిపొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రతిరోజూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు వస్తుండటంతో ఈ అపరిశుభ్ర పరిస్థితులు వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు అధికంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతిని ధులు, సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగునీటి నిల్వను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.







**తెలుగు జ్యోతి జులై 23 కూకట్పల్లి :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ SIR కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం, 258 ప్రశాంత్ నగర్ డివిజన్ లో BLO, BLA లతో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు GVR గారు పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, ప్రశాంత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు, కూకట్పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల రమేష్, = వాసు, ఫాల్గుణ రావు, సుదర్శన్ మేకల, రమణ, బచ్చలి రవి, వలకొండ ప్రభాకర్, గెంటే నర్సింహా, రవికాంత్, శాఖ అనిల్ పాల్గొన్నారు.

# జూలై 24 విద్యార్థి సంఘాల బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటింపు

**ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించిన ఎఐఎఫ్‌డీవై**

**నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**

**మియాపూర్‌లో విలేకరుల సమావేశంలో ఎఐఎఫ్‌డీవై నాయకుల ప్రకటన**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జులై 23:**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నీట్ ప్రశ్నపత్రం లీకేజీని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువకులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఎఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కమిటీ తీవ్రంగా ఖండించింది. మియాపూర్‌లోని స్టాలిన్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ డి. మధుసూదన్ మాట్లాడుతూ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వం, సమస్యను పరిష్కరించకుండా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దమనకాండకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువజన కార్యకర్తలపై లాఠీచార్జి చేసి




పలువురిని గాయపరచడం ఖండనీయమని అన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని కేంద్ర ప్రభుత్వం ఖండించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జూలై 24న వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ఎఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, రాష్ట్రంలోని అన్ని వామపక్ష యువజన సంఘాలు ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, ఎం.డి. సుల్తానా బేగం, డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రసూరికి సినారె సాహితీ పురస్కారం



**మహాకవి సినారె 95వ జయంతి సందర్భంగా ప్రతిష్ఠాత్మక గౌరవం**

**ఆగస్టు 2న హైదరాబాద్‌లో పురస్కార ప్రదానోత్సవం**

**సాహిత్యానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్న రవీంద్రసూరి**

**తెలుగుజ్యోతి హైదరాబాద్, జులై 23:**

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కవి, సినీ దర్శకుడు నామాల రవీంద్రసూరికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక డా. సి. నారాయణరెడ్డి (సినారె) స్మారక సాహితీ పురస్కారం ప్రకటించారు. మహాకవి సినారె 95వ జయంతిని పురస్కరించుకొని, సినారె కళాపీఠం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆగస్టు 2న హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సెమినార్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి తనను ఎంపిక చేసిన ఎంపిక కమిటీ సభ్యులకు, సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములుకు రవీంద్రసూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా, తెలుగు సాహిత్యానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో ప్రత్యేక పూజలు..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 23:**

మియాపూర్ డివిజన్‌లోని ఎస్.ఆర్. ఎస్టేట్స్ కమ్యూనిటీ హాల్‌లో గంగాధర శాస్త్రి, శ్రీమతి రమాదేవి ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు నిర్వహించిన ప్రత్యేక వారాహి అమ్మవారి పూజా కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించి, తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడపా దుర్గా, మియాపూర్ డివిజన్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, వెంకటేశ్వర్లు, బాబ్జీ, శరత్,వంశీ, ప్రవీణ్, వాసు, రత్నాచారి, వినోద్ తదితర నాయకులు, భక్తులు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# ఒడిశాలోని పూరీలో కేటీఆర్ సైకత శిల్పం

**కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు**

**తెలంగాణ ఫ్యూచర్ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలని వెల్లడి**

**ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో స్పష్టం**

**పర్యాటకులను ఆకట్టుకున్న కేటీఆర్ సైకత శిల్పం**

**సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 23:**

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. 50వ జన్మదినం సందర్భంగా పూరీ తీరాన ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. శేరిలింగంపల్లికి చెందిన ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంను ఏర్పాటు చేశారు. కేటీఆర్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం అంటూ పేర్కొన్నారు. టూరిస్టులు కేటీఆర్ సైకత శిల్పం చిత్రాన్ని తమ ఫోన్ లల్లో ఫోటోలు తీసుకొని మురిసిపోయారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం కేటీఆర్ అంటూ జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. తెలంగాణలోని కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం కేటీఆర్ అని నిర్వాహకులు పేర్కొన్నారు. మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు, ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో పేర్కొన్నారు. సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని వెల్లడించారు. పార్టీ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో కేటీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన మెజార్టీని సాధించబోతున్నామని తెలిపారు.




ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరమి కొట్టే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయని, కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.

## డాక్టర్ డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించిన బంధువులు స్నేహితులు.

**తెలుగు జ్యోతి దినపత్రిక 23 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా , సంగారెడ్డి టౌన్ లో ఈ మధ్యనే డాక్టర్ అవార్డు గ్రహీత ప్రేమానందం కు శు భాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరించారు. సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వారు, గంగారాం , పి స్వర్ణ రేఖ గంగారాం,, డి సుధీర్ కుమార్, డాక్టర్ డి అక్షయ సుధీర్ కుమార్, మరియు వారి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.



# మైక్రో బాక్స్ కార్మికుల పోరాటానికి సిఐటియు సంఘీభావం.





మైక్రో బాక్స్ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుంది.
మైక్రో బాక్స్ యాజమాన్యం చట్ట విరుద్ధంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి.
మైక్రో బాక్స్ యాజమాన్యం మొండి వైఖరి వీడాలి లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తాం.
పరిశ్రమల్లో ఉత్పత్తులు జరగాలంటే కార్మికుల శ్రమశక్తితోనే సాధ్యం.
సిఐసిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మల్లేష్ హెచ్చరిక.

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 23 సంగారెడ్డి ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో మైక్రో బాక్స్ కార్మికుల పోరాటానికి (సిఐటియు) సంఘీభావంగా నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం మాట్లాడుతూ మైక్రో బ్యాక్స్ పరిశ్రమలో 26 సంవత్సరాలు నుండి కార్మికులు కష్టపడి పనిచేస్తే పరిశ్రమ అభివృద్ధి అయిందని పరిశ్రమలో జరిగిన చిన్న ఘటనతో కార్మికులకు సంబంధం లేకుండా మొత్తం 13 మందిని అక్రమంగా తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. తొలగించిన కార్మికులను డ్యూటీలోకి తీసుకోవాలని లేబర్ అధికారులు, జిల్లా అధికారు లు జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ మంత్రిని కలిసిన యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. యాజమాన్యం మొండివైఖరి విడనాడి కార్మికులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలని హెచ్చరించారు. డీసీఎల్ వద్ద చర్చలు జరుగుతున్న సందర్భంలో కార్మికులను తొలగించడం చట్ట విరుద్ధమని అధికారులు చెప్పిన యాజమాన్యం వినకుండా కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తుందని, ఇలాంటి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ( సిఐటియు) కార్మిక వర్గం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు పి బాగారెడ్డి, ఏ మాణిక్ సహాయ కార్యదర్శి, ఎం యాదగిరి, యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, వివిధ యూనియన్ల నాయకులు, ప్రసన్న రావు, రాందాస్, శ్రీధర్, పరమేశ్వర్, రాందాస్ , దయానంద్, రాంరెడ్డి, విష్ణు ,మల్లేష్ మరియు మైక్రో బాక్స్ కార్మికులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిబినిర్మల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో 1000 మందితో మహాపా దయాత్ర.







రాహుల్ గాంధీకి మద్దతుగా నల్ల టీషర్ట్స్ ధరించి క్లాసిక్ గార్డెన్స్ నుండి గంజి మైదాన్ వరకు పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.
ప్లాకార్డులు, నినాదాలతో పోరెత్తించిన సంగారెడ్డి.
రాహుల్ గాంధీకి మద్దతుగా గత మూడు రోజుల నుండి సంగారెడ్డిలో కొనసాగుతున్న ఆందోళనలు.
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మహా ర్యాలీ.
డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మహా పాదయాత్రలో పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి దిగీనపత్రిక జులై 23 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, నీట్ పేపర్ లీకేజీ ఘటన బాధితులపై చర్యలు తీసుకోవాలంటూ రాహుల్ గాంధీ చేసిన నిరసనలకు మద్దతుగా సంగారెడ్డిలో మూడోరోజు ఆందోళనలు కొనసాగాయి. ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ఆటవికపు చర్య అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. తమ పార్టీ నేతలను నిర్బంధించి, పార్లమెంటు లో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులతో పాటు, రాహుల్ గాంధీకి మద్దతుగా పాదయాత్ర చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నల్ల టీషర్ట్స్ ధరించి సుమారు 1000 మందితో పాదయాత్రలో పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ నుండి మొదలుకొని గంజి మైదాన్ వరకు ఐదు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ సాగింది. ప్ల కార్డుల ప్రదర్శన, నినాదాలతో, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన హోరెత్తించారు.

# హాఫీజ్‌పేట్ రేషన్ షాపులో ఈ కేవైసీ గందరగోళం..!

దుకాణం మూసివేతపై కార్డుదారుల ఆందోళన..
వృద్ధులు, మహిళలు, కూలీలకు తప్పని ఇబ్బందులు

తెలుగుజ్యోతి మియాపూర్,జులై23:

శేరిలింగంపల్లి మండలం హాఫీజ్‌పేట్‌లోని ఫెయిర్ ప్రైస్ షాప్ నెం.1581409లో రేషన్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ కేవైసి ప్రక్రియ నిర్వహించకపోవడంతో కార్డుదారులు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగాఈ కేవైసి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించిన నేపథ్యంలో, ప్రక్రియ పూర్తికాకపోతే రేషన్ సదుపాయాలు నిలిచిపోతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే సంబంధిత రేషన్ డీలర్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుకాణాన్ని మూసివేస్తుండటంతో, ప్రతిరోజూ షాపు వద్దకు వస్తున్న కార్డుదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారని తెలిపారు.”రేషన్ సేవల కోసం వస్తే తాళం వేసి కనిపిస్తోంది.. మా సమయం, పనిదినాలు వృథా అవుతున్నాయి” అంటూ పలువురు కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, కూలీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం చూపుతున్న రేషన్ డీలర్‌పై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు సివిల్ సప్లైస్




అధికారులను కోరారు. అలాగే గడువులోగా ఈ కేవైసి ప్రక్రియ పూర్తి చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి,




రేషన్ సేవలు సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ సహ-సృష్టికర్త సంధ్యారాణి కొమ్మలపాటి కి ప్రతిష్టాత్మకమైన “నేషనల్ బంగారు నంది అవార్డు 2026” అవార్డు అందజేత



హైదరాబాద్ జులై 23 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ మరియు ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ సహ-సృష్టికర్త సంధ్యారాణి కొమ్మలపాటి గారికి ప్రతిష్టాత్మకమైన “నేషనల్ బంగారు నంది అవార్డు 2026” అందజేయడం జరిగిందిఈ అవార్డును జూలై 19, 2026 ఆదివారం, హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో, జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం & బోనాల ప్రత్యేక అవార్డుల కార్యక్రమంలో అందజేశారు.రియల్ ఎస్టేట్ రంగంలో తన నాయకత్వంతో పాటు, ఓపెన్ ప్లాట్స్ విల్లాస్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన సంధ్యారాణి కొమ్మలపాటి పారదర్శకమైన మరియు సాంకేతిక ఆధారిత రియల్ ఎస్టేట్ సేవలను ప్రజలకు అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.వ్యాపార విజయాలతో పాటు, సామాజిక సేవలోనూ ఆమె విశేష సేవలు అందిస్తూ, సమాజ సంక్షేమం, మహిళా సాధికారత, మరియు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోసానుకూలమార్పునుతీసుకువస్తున్నారు.నేషనల్ బంగారు నంది అవార్డు -- 2026” ఆమె నాయకత్వానికి, సేవా భావానికి, సమాజాభివృద్ధికి చేసిన కృషికి లభించిన గొప్ప గుర్తింపుగా నిలిచింది.సంధ్యారాణి కొమ్మలపాటి కి రవీంద్ర భారతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ వస్ డాట్ కంలోప్రాపర్టీని తెలివిగా ఎంచుకోండి... తెలివిగా పెట్టుబడి పెట్టండి. మీ భవిష్యత్తును సురక్షితం చేసుకోండి.ఫోన్ నెంబర్: 73373 17289 / 99593 54255

## రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు





దర్గా రోడ్డులోని కూరగాయల వ్యాపారులను ఏడో వార్డుకు తరలించిన మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 23

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి ముందస్తు చర్యలు చేపట్టారు. స్వాతి బేకరీ నుంచి మీసేవ వరకు దర్గా రోడ్డుకు ఇరువైపులా కూరగాయల విక్రయాలు, ఇతర వ్యాపారాలు నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో కమిషనర్ సాహితీ రెడ్డి దర్గా రోడ్డును స్వయంగా పరిశీలించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని పేర్కొంటూ, వ్యాపారులు అందరూ ఏడో వార్డులోని మటన్ మార్కెట్ వెనుక ఉన్న రోడ్డులో తమ వ్యాపారాలను కొనసాగించాలని సూచించారు. వ్యాపారులు కూడా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ సూచనలను పాటించాలని కమిషనర్ కోరారు. ఈ చర్యతో దర్గా రోడ్డులో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలు, వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, మున్సిపల్ జవాన్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపు.

తెలుగు జ్యోతి హైదరాబాద్, జూలై 23:



రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగ నియామకాలలో జాప్యం, పెండింగ్ నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి అమలు తదితర డిమాండ్ల సాధన కోసం నిరుద్యోగ జేఏసీ (Joint Action Committee) ఆధ్వర్యంలో జూలై 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు మరియు ప్రజలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు రోజుల తెలుగు ఉపాధ్యాయ శిక్షణ శిబిరం విజయవంతం





**బోధనా నైపుణ్యాల పెంపునకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరం**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 23

రంగారెడ్డి జిల్లా తెలుగు సబ్జెక్ట్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ శిబిరం మూడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించి ఘనంగా ముగించారు. కొత్తూరులోని పీఎం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన ముగింపు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కోర్సు డైరెక్టర్ అంకూర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో తెలుగు బోధనలో ఆధునిక పద్ధతులు, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచే విధానాలు, తరగతి గదిలో సమర్థవంతమైన బోధనకు అవసరమైన నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. బోధనలో సృజనాత్మకత, విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్లు కిషన్ చౌహాన్, వెంకటేష్, మల్లికార్జున్, కుమార్ నారాయణ, భవాని జగదీశ్వర్ తమ అనుభవాలను పంచుకుంటూ వినూత్న బోధనా విధానాలను వివరించారు. వారి సూచనలు, ప్రదర్శనలు శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దార్ల రాఘవేంద్రాచార్య ముఖ్య అతిథిగా హాజరై కోర్సు డైరెక్టర్ అంకూర్ నాయక్‌తో పాటు రిసోర్స్ పర్సన్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. మూడు రోజుల శిక్షణ ద్వారా బోధనా నైపుణ్యాలు మరింత మెరుగుపడ్డాయని, తెలుగు భాషను విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా బోధించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని పాల్గొన్న ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యా శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటి రుచి.అమ్మ చేతి ప్రేమ. నందికాస్ కిచెన్‌లో ప్రతి వంటకం ఓ అనుభూతి





**సినీ రంగం నుంచి ఆహార రంగంలోకి నాగులపల్లి అచ్యుత్... తన భార్య తార అభిరుచికి రూపమిచ్చిన సంప్రదాయ వంటల నిలయం**

హైదరాబాద్ జులై 23 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

రుచికరమైన ఆహారం కేవలం ఆకలిని తీర్చడానికే కాదు... ఆరోగ్యాన్ని, ఆత్మీయతను, అనుబంధాన్ని పంచేదిగా ఉండాలనే సంకల్పంతో యూసుఫ్‌గూడలో ప్రారంభమైన లినందికాస్ కిచెన్‌లి నగర ఆహార ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సంప్రదాయ గ్రామీణ రుచులు, పరిశుభ్రమైన వంట, ఆత్మీయ సేవలతో ఈ ఆహార కేంద్రం ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తోంది. సినీ పరిశ్రమలో డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, పలు చిత్రాల్లో పోస్ట్ ప్రొడక్షన్ విభాగంలో సేవలందించిన లినాగులపల్లి అచ్యుత్, వంటలపై తన సతీమణి లిలితారకు ఉన్న అభిరుచిని వ్యాపారంగా మలిచి "నందికాస్ కిచెన్"ను ప్రారంభించారు. నాణ్యత, పరిశుభ్రత, వినియోగదారుల సంతృప్తి విషయంలో ఎలాంటి రాజీ ఉండదనే లక్ష్యంతో ఈ కిచెన్‌ను నిర్వహిస్తున్నారు. తాజా పదార్థాలతో, తక్కువ మసాలా, అధిక రుచి, సంప్రదాయ పద్ధతుల్లో తయారయ్యే ప్రతి వంటకం ఇంట్లో తిన్న అనుభూతిని కలిగిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్న భోజనం వరకు, రాత్రి ప్రత్యేక పాయాతో పాటు రోజువారీ ప్రత్యేక వంటకాలువినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి."మా వద్ద వడ్డించేది కేవలం ఆహారం కాదు... మా కుటుంబం ప్రేమతో తయారు చేసిన ఆతిథ్యం" అనే భావనతో ప్రతి కస్టమర్‌ను కుటుంబ సభ్యుడిగా భావించి ఆహ్వానించడం నందికాస్ కిచెన్ ప్రత్యేకతగానిలుస్తోంది. యూసుఫ్‌గూడ మెట్రో లిలిపిల్లర్ నంబర్ 1492లి సమీపంలో ఉన్న నందికాస్ కిచెన్ ఇప్పటికే స్థానికులతో పాటు ఆహార ప్రియుల ప్రశంసలు అందుకుంటోంది. ఒకసారి రుచి చూసిన వారు మళ్లీ రావాలనిపించేలా ప్రతి వంటకాన్ని అత్యంత శ్రద్ధతో సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రుచికి, నాణ్యతకు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే ప్రతి ఒక్కరూ ఒకసారి నందికాస్ కిచెన్‌కు విచ్చేసి సంప్రదాయ గ్రామీణ వంటకాల అసలైన రుచిని ఆస్వాదించాలని నాగులపల్లి అచ్యుత్, తార దంపతులు ఆహ్వానించారు. "మీ అభిమానం... మా ప్రేరణ" అంటూ ప్రతి అతిథిని ఆప్యాయంగా స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

## సర్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తపు జంగం గౌడ్..



తెలుగుజ్యోతి, కొండాపూర్ జులై 23:

కొండాపూర్ డివిజన్ పరిధిలో గల పోలీస్ క్యాంప్ 8 బెటాలియన్ బిక్షపతి ఫంక్షన్ హాల్ లో వర్షా నగర్ కాలనీవాసులు కొత్తగూడ విలేజ్ వాళ్ళు , ఆనంద్ నగర్, ఉట్ల సత్తయ్య కాలనీ, శ్రీనివాస్ కాలనీ అందరూ తమ ఓటును అప్లికేషన్ ఫామ్స్ ఫామ్స్ తీసుకొని ఫిలప్ చేసి బి ఎల్ వో ల కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో రక్తపు జంగం గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీవాసులు వందలాది మంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ ధర్నా

**కేంద్ర ప్రభుత్వ తీరుపై మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 23





రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను నిరసిస్తూ కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగళ్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం, విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన ఘటన అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం, వారికి మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి. నీట్ పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరిం చుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలి. చివరగా, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించం: కొత్తూరులో కాంగ్రెస్ ధర్నా,



**కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 23




నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌తో పాటు దేశవ్యాప్తంగా జరిగిన వివిధ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును ఖండిస్తూ కొత్తూరు మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాలతో పేపర్ లీకేజీల రూపంలో చెలగాటమాడడం అత్యంత బాధాకరమని అన్నారు. పరీక్షల పారదర్శకతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతున్నా, వరుస పేపర్ లీకేజీలతో వారి శ్రమ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపించారు. పేపర్ లీకేజీ ఘటనలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, వీరమోని దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్దన్ చారి, కర్రోళ్ల సురేందర్, ఎమ్మె సత్తయ్య, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మహేష్ గౌడ్, సురేష్, భరత్, పాశం కృష్ణ, ఎస్కే కాజా, చిలకమర్రి నరసింహ, జగన్, విజయపాల్ రెడ్డి, కూన శివకుమార్ గౌడ్, చింత సాయి తేజశ్వర్, పెంటయ్య, నరసింహ గౌడ్, బాలరాజు, రాజు, శివ, లక్ష్మయ్య, తిగాపురం ఆంజనేయులు, సుమన్, అనిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్( టిజేప) ఆవిర్భావ వేడుకలలు.





గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డీ .ప్రేమ ఆనందం కు ఘనంగా సన్మానం జర్నలిస్టులు, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు. సీనియర్ జర్నలిస్టులకు, యువజన సంఘాలు, వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులకు సన్మానం.
టీజేప సభ్యులకు హెల్త్ కార్డులు హామీ జిల్లాలో యూనియన్ బలోపే దానికి కార్యక్రమాలు..

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 23 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవరాపల్లి అశోక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన సమావేశం లో వివిధ ప్రజా సంఘాలు మరియు కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశంలో టీజేసి జర్నలిస్టులో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఈమధ్య డాక్టరేట్ అవార్డు గ్రహీతను ,డీ ప్రేమానందం ను ఆహ్వానించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేసిన, టీజేప జర్నలిస్టులు మరియు వివిధ ప్రజా, కుల సంఘాల నాయకులు. ఈ సమావేశంలో వివిధ యువజన మరియు బిసి దళిత బహుజన సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొని ప్రశంసించారు. డాక్టర్ ప్రేమానందం మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు వారధిగా పని చేస్తారన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయబద్ధంగా వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. రాత్రింబగళ్లు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పత్రికా విలేకరులకు తగిన గౌరవం ఇస్తూనే వారి సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉండాలి ప్రభుత్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల్, మరియు బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రభు గౌడ్, దళిత బహుజన జిల్లా నాయకులు బంగారు కృష్ణ, దళిత బహుజన జిల్లా నాయకులు వేణు గోపాల్, టీజేప జిల్లా నాయకులు డి అశోక్, మహమ్మద్ ముజాహిద్, ఖలీల్, ఎం అశోక్ బాబు, దశరథ్, జర్నలిస్టు మల్లేష్, మైపాల్ రెడ్డి చంద్రారెడ్డి రామకృష్ణ ఇందూరి కృష్ణ బి రాజు రమేష్ దానమోహన్ తదితరులు పాల్గొన్నారు జర్నలిస్టులు వార్తలు రాయడంలో వారి పాత్ర కీలకమన్నారు. టీజేప జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, మరియు ఇతర సౌకర్యాలు, వసతులు, ప్రభుత్వాలు కల్పించాలన్నారు.

## సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరుతూ బిఆర్ఎస్ లో ఫ్లోర్ లీడర్ వృద్ధి రాజు రవీంద్ర ను కలిసిన ఎమ్మెల్యేలు మాణిక్ రావు చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి దినపత్రిక 23 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు లు ఢిల్లీలో కేంద్ర రైల్వే, సమాచార ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, అండ్ ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతి పత్రాలు. సమర్పించారు

**సంగారెడ్డి కోసం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రధాన ప్రతిపాదనలు,**

ప్రతిపాదిత ముంబైబిహైదరాబాద్ హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ రైలు సంగారెడ్డిలో బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ కు అత్యంత సమీపంలో జిల్లా కేంద్రంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డిలో ఐఐటి హైదరాబాద్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఔషధ పరిశ్రమలు, జాతీయ రహదారులు, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా వేలాది కుటుంబాలు స్థిరపడుతున్న నేపథ్యంలో ఇక్కడ బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేస్తే లక్షలాదిమందికి ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జహీరాబాద్ కోసం ఎమ్మెల్యే మాణికరావు ప్రతిపాదన లు. జైరాబాద్ రైల్వే స్టేషన్లో రైల్వే రేట్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరిపాలన సాంకేతిక చర్యలు చేపట్టాలని కోరారు. రేక్ పాయింట్ ఏర్పడు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు ఎరువులు, దాన్యం సిమెంటు ఉక్కు ఆటోమొబైల్ ఉత్పత్తులు తదితర పరిశ్రమగా వస్తువుల రవాణా మరింత సులభతరం అవుతుందని వివరించారు. దీనివల్ల రవాణా చార్జీలు తగ్గి పరిశ్రమల పోటీ తత్వం పెరగడంతో పాటు రైతులు, వ్యాపారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. అలాగే పెట్టుబడులు ఉపాధి అవకాశాలు పారిశ్రామిక అభివృద్ధికి ఇది బలమైన ఊతమిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మరియు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్

## రూ.345 కోట్లతో 6 లేన్లు.. మరింత వేగంగా ఎయిర్‌పోర్టుకు ప్రయాణం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జీహెచ్ఎంసీ మరో ఫ్లైఓవర్ నిర్మించేందుకు రెడీ అయింది. రూ.345 కోట్లతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి కాటేదాన్, శంషాబాద్ రోడ్ వరకు 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే పాతబస్తీ, ఎల్‌బీ నగర్, కంచన్‌బాగ్, హయత్‌నగర్ ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు మరింత వేగంగా ప్రయాణం సాగనుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం, ఇంధన వ్యయం కూడా ఆదా కానుంది. ఈ ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను జీహెచ్ఎంసీ వేగవంతం చేస్తోంది. హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పాతబస్తీ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించే లక్ష్యంతో కీలక ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది. మైలార్‌దేవ్‌పల్లి నుంచి కాటేదాన్, శంషాబాద్ రోడ్ వరకు ఆరు లేన్ల గ్రేడ్ సెపరేటర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. సుమారు రూ.345 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఫ్లైఓవర్‌కు పరిపాలనా అనుమతులు వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధంగా ఉన్నారు. అధికారిక ఆమోదం కోసం ఎదురుచూస్తూనే ప్రాజెక్టు ఆలస్యం కాకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, శంషాబాద్ రోడ్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకం అనుభవించే వాహనదారులకు భారీ ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా పాతబస్తీ, కంచన్‌బాగ్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఓవైసీ ఫ్లైఓవర్, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ దాటిన తర్వాత మైలార్‌దేవ్‌పల్లి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ కారణంగా ఆ మార్గంలో ఎయిర్‌పోర్టుకు వేళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ప్రయాణ సమయం, ఇంధన వ్యయం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా అవసరమైన భూసేకరణ ప్రక్రియపై కూడా జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. భూమి యజమానులకు ట్రాన్స్‌ఫర్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ఇవ్వడం లేదా అవసరమైతే నష్టపరిహారం చెల్లించడం ద్వారా భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర దక్షిణ భాగంలో ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడి.. ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి కొత్త ఊపు రానుంది.

## నర్సప్పగూడ గ్రామ రోడ్డు మరమ్మతులు చేపట్టించిన గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్






తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 23

ఇటీవల కురిసిన భారీ వర్షాలతోనందిగామ--నర్సప్పగూడ ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ గురువారం మరమ్మతు పనులు చేపట్టించారు. రహదారిలోని గుంతలను మట్టితో పూడ్చి చదును చేయించడంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. దీంతో గ్రామస్తులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్, వార్డు సభ్యులు శేఖర్, రాఘవేందర్, కృష్ణ, బీరప్ప, కారోబార్ శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన ఊరు-వాడ

**హైదరాబాద్ :** వంద కోట్లతో సోషల్ సర్వీస్ చేస్తాం? గ్రామాలను తీర్చిదిద్దుతాం? ప్రజాసమస్యలను పాలకుల దగ్గరకు చేరుస్తామంటూ భారీ ఎలివేషన్లు ఇచ్చిన సంస్థ.. షట్‌డౌన్ చేస్తున్నట్టు సంచలన ప్రకటన చేసింది. అసలింతకి ఏం జరిగింది?? ఎన్టీఆర్ చెప్పినా ప్రజాసేవ ఆపేదేలేదన్న నిర్వాహకులు ఎందుకు వెనక్కి తగ్గారు?? కావాలనే ఆగిపోయారా?? ఎవరైనా ఆపేశారా?? అనేది సంచలనంగా మారింది.. సోషల్ మీడియా సెన్సేషన్.. రా ఎన్టీఆర్ సంస్థ బుధవారం సడెన్‌గా యూటర్న్ తీసుకుంది. తమ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఎక్స్‌లో ప్రకటించడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అయితే ఇది ఎన్టీఆర్ అభిమానుల ఒత్తిడితో జరిగిందా?? లేక ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి డైరెక్ట్ మెసేజ్ ఏమైనా వెళ్లిందా?? లేకపోతే మరెవరి ప్రమేయమైనా ఉందా?? అన్న చర్చ సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. రా ఎన్టీఆర్ సంస్థను నిలిపివేస్తున్నామని చెప్పడంతో పాటు? ఇందులో విషయం సాధించిన వారందరికి అభినందనలని ఫినిషింగ్ టచ్ ఇవ్వడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఊరు?వాడ పేరుతో సుమారుగా 100 కోట్ల సేవా యజ్ఞం చేపడుతున్నట్టు రా ఎన్టీఆర్ సంస్థ ఆర్గనైజర్ సాయి రూప్ ఓ సంచలనమే సృష్టించారు. ఫ్యాన్స్ వద్దన్నా? తమ హీరో ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు కంప్లైంట్ చేసినా? రా ఎన్టీఆర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చినా ఏమాత్రం తగ్గకుండా ఈనెల 18న తిరుపతిలో మీటింగ్ పెట్టి తమ అజెండా ఏంటో వివరించారు సంస్థ ఆర్గనైజర్ సాయిరూప్. అభిమాని అంటే నలుగురికి ఉపయోగపడాలి అనే ఎన్టీఆర్ మాటను దృష్టిలో పెట్టుకొనే సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎవరు అడ్డొచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా సేవ చేస్తామని రా ఎన్టీఆర్ సంస్థకు భారీ ఎలివేషన్లిచ్చారు. కట్ చేస్తే? క్లోజ్ బటన్ నొక్కి ఇప్పుడందరిని షాక్‌కు గురిచేశారు. అయితే? ఎందుకు వెనక్కి తగ్గారో, సంస్థను ఎందుకు మూసివేస్తున్నారో అన్న విషయాలపై రా ఎన్టీఆర్ నిర్వాహకులు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ 100 కోట్లు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి అన్న ప్రశ్నలకు సాయి రూప్ దగ్గర స్పష్టమైన సమాధానం లేకపోవడం, ఫలితంగా పెద్దఎత్తున విమర్శలు రావడమూ ఓ కారణంగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఎన్టీఆర్ అభిమానుల సంఘం కన్వీనర్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఆఫ్టర్ ప్రెస్‌మీట్ రా ఎన్టీఆర్ సంస్థపై విమర్శలు మరింత పెరిగాయి. దీంతోనే రా ఎన్టీఆర్ సంస్థ సేవలను నిలిపివేసిందన్న ప్రచారమూ జరుగుతోంది. మరోవైపు ఊరు-వాడ కార్యక్రమాన్ని క్యాన్సిల్ చేయాలని ముగ్గురు బలమైన వ్యక్తులు పోరాడుతున్నారు అంటూ తనదైన శైలిలో కామెంట్లు చేశారు సాయిరూప్. అయితే? ఇప్పుడు వారి మాటలు నిజమయ్యాయా.. నిజంగానే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడానికి కొన్ని శక్తులు పోరాడాయా?? అందుకే విజయం సాధించిన వారికి అభినందనలు అంటూ రా ఎన్టీఆర్ ఇలాంటి పోస్ట్ పెట్టిందా?? అంటూ పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా? ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం కావాలంటే రా ఎన్టీఆర్ ఆర్గనైజర్ సాయిరూప్ మళ్లీ మాట్లాడాల్సిందే.

## ఫస్ట్...లాస్ట్... తెలంగాణనే

**హైదరాబాద్ :** కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2.0 నివేదికలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మిశ్రమ ఫలితాలను సాధించింది. ఓవరాల్ నేషనల్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించి, గతంలో ఉన్న స్థానం నుంచి ఏకంగా 18వ స్థానానికి చేరింది. మొత్తం 1000 పాయింట్లకు గాను 599.7 స్కోరు సాధించి ప్రచేష్ట-3 బ్యాండ్‌లో నిలిచింది. స్కూళ్లకు విద్యార్థుల రాక , అడ్మిషన్ల ప్రక్రియలో సాధించిన ప్రగతి వల్లనే రాష్ట్రం ఓవరాల్ ర్యాంకింగ్‌లో పైకి ఎగబాకినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. అయితే ర్యాంక్ మెరుగైనప్పటికీ అసలైన చదువుల నాణ్యతలో మాత్రం తెలంగాణ ఘోరంగా విఫలమైంది. విద్యార్థుల సామర్థ్యం, అధ్యయన ఫలితాలు.. అంటే లెర్నింగ్ ఔట్ కమ్ విభాగంలో రాష్ట్రం అత్యంత పేలవ ప్రదర్శన కనబరిచింది. ఈ విభాగానికి కేటాయించిన 240 మార్కులకు గాను తెలంగాణ కేవలం 69 మార్కులు (28.8%) మాత్రమే సాధించి, జాతీయ స్థాయిలో 26వ స్థానంలో నిలిచింది. తరగతి గదిలో బోధన, విద్యార్థుల్లో కనీస అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్ర సామర్థ్యాలు ఇంకా తీవ్ర ఆందోళనకరంగానే ఉన్నాయని ఈ అంకెలు తేటతెల్లం చేస్తున్నాయి. మరోవైపు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత కూడా విద్యాశాఖను వేధిస్తోంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో కేటాయించిన 190 మార్కులకు 91.9 మార్కులు సాధించి రాష్ట్రం 20వ స్థానంలో నిలిచింది. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ తాగునీరు, సరైన శౌచాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేవలం ఓవరాల్ ర్యాంకింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టకుండా, నాణ్యమైన విద్యనందించడంతో పాటు టీచర్ల శిక్షణ, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ తక్షణమే ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్




జర్మన్ నియంత, లక్షలాది మంది మరణానికి కారణమైన అడాల్ఫ్ హిట్లర్ పుట్టిన ఇంటిని ఆస్ట్రియా ప్రభుత్వం పోలీస్ స్టేషన్‌గా మార్చింది. నయా–నాజీలకు, తీవ్రవాద భావజాలం ఉన్నవారికి ఈ భవనం ఒక పుణ్యక్షేత్రంగా మారకుండా నిరోధించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘకాలం పాటు కొనసాగిన వివాదాలకు ముగింపు పలుకుతూ, పునరుద్ధరించిన ఈ భవనాన్ని జూలై 22న అధికారికంగా ప్రారంభించారు. ఆస్ట్రియాలోని బ్రానో అమ్ ఇన్ పట్టణంలో, జర్మనీ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఇంట్లో హిట్లర్ 1889లో జన్మించాడు. అయితే, అతను ఇక్కడ కొద్ది కాలం మాత్రమే నివసించాడు. నాజీల పాలనలో ఈ భవనాన్ని ఒక స్మారక చిహ్నంగా, ఆర్ట్ మ్యూజియంగా మార్చారు. నాజీల పతనం తర్వాత, ఈ భవనం నయా–నాజీలకు ఆకర్షణ కేంద్రంగా మారింది. ఏటా హిట్లర్ పుట్టినరోజున ఇక్కడికి వచ్చి నివాళులర్పించడం వివాదాలకు దారితీసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం, ఆస్ట్రియా ప్రభుత్వం 2017లో ఈ భవనాన్ని చట్టపరంగా బలవంతంగా స్వాధీనం చేసుకుంది. అనంతరం, సుమారు 20 మిలియన్ యూరోలకు పైగా భారీ వ్యయంతో దీనిని పునరుద్ధరించి, పోలీస్ స్టేషన్‌గా మార్చింది. భవనం ముందు ఇప్పుడు కేవలం 'పోలీస్' అనే బోర్డు మాత్రమే కనిపిస్తుంది. హిట్లర్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. అయితే, భవనం బయట గతంలోనే ఏర్పాటు చేసిన 'మరోసారి ఫాసిజం వద్దు' అని రాసి ఉన్న స్మారక శిలను మాత్రం అలాగే ఉంచారు. ప్రభుత్వ నిర్ణయంపై స్థానిక అధికారులు, ప్రజల నుంచి ఎక్కువగా మద్దతు లభిస్తోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో వివాదాలు సమసిపోతాయని, ప్రశాంతత నెలకొంటుందని వారు ఆశిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయంపై విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. హోలోకాస్ట్ (యూదులపై సాగించిన దారుణ మారణహోమం) బాధితుల సంఘమైన 'మౌతాసెన్ కమిటీ' వంటి సంస్థలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. చరిత్రను గుర్తుచేసుకుని, భవిష్యత్ తరాలకు దాని తీవ్రతను తెలియజేయడానికి బదులుగా, దానిని పూర్తిగా మరుగునపరిచే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు బదులుగా ఈ భవనాన్ని ఒక చారిత్రక మ్యూజియం లేదా విద్యా కేంద్రంగా మార్చి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్య ద్వారా, వివాదాస్పద చారిత్రక ప్రదేశాలను రోజువారీ వినియోగంలోకి తేవడం ద్వారా వాటి ప్రాధాన్యతను తగ్గించాలన్న ఆస్ట్రియా వ్యూహం స్పష్టమవుతోంది.

# జంతర్ మంతర్‌కు వేలాది మంది.. ఇది వాంగ్‌చుక్, దిప్కే వల్ల కాదు



**న్యూఢిల్లీ:** జంతర్ మంతర్ వద్ద గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న నిరసనలకు వేలాది మంది తరలివస్తున్నారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే నేతృత్వం వహిస్తుండగా, లడఖ్‌కు చెందిన పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహారదీక్ష చేపట్టడంతో ఈ ఉద్యమానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యం లభించింది. అయితే, ఇంతమంది జనం స్వచ్ఛందంగా తరలివస్తుండటానికి అసలు కారణం ఈ ఇద్దరు నేతల ఆకర్షణ మాత్రమే కాదని, 2026 నీట్ యూజీ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఆన్–స్క్రీన్ మార్కింగ్ అవకతవకల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో పేరుకుపోయిన తీవ్ర ఆగ్రహమేనని క్షేత్రస్థాయి పరిశీలనలు చెబుతున్నాయి. పరీక్ష ఒత్తిడితో తోబుట్టువులను, స్నేహితులను కోల్పోయిన అనేకమంది యువకులు, పాఠశాల విద్యార్థులు సైతం తల్లిదండ్రులకు తెలియకుండా ఇక్కడికి చేరుకుంటున్నారు.

జంతర్ మంతర్‌కు ఇప్పుడు వేలాదిగా చేరుతున్న వారిని నడిపిస్తున్నది ఒక్క నాయకుడు కాదని విశ్లేషకులు చెబుతున్నారు. లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం తర్వాత విద్యార్థులు, యువతలో ఆగ్రహం మరింత పెరిగిందని అంటున్నారు. అదే దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఢిల్లీకి రావడానికి కారణమైందని పేర్కొంటున్నారు. అందుకే ఈ ఉద్యమం వ్యక్తుల చుట్టూ కాకుండా ప్రజల ఆవేదన చుట్టూ విస్తరిస్తోందని వివరిస్తున్నారు.

**ఇలా మొదలైంది**

సీజేపీ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఏఐఎస్ఏ వంటి విద్యార్థి సంఘాలు 2026 జూన్ 6 నుంచి జంతర్ మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని, శాంతియుత నిరసనకారులపై బలప్రయోగం ఆపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జూన్ 28న వాంగ్‌చుక్ దీక్ష ప్రారంభించగా, జులై మధ్యలో బారికేడ్లు తొలగించి, ఆయనను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం, దిప్కేపై సిరా దాడి ఘటన మీడియా దృష్టిని మరింత పెంచాయి.

జులై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజు 'సంసద్ చలో' పేరిట వేలాది మంది నిరసనకారులు పార్లమెంట్ వైపు కవాతు చేపట్టగా, భద్రతా బారికేడ్లను దాటే యత్నం చేయడంతో పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో నిరసనకారులు, పోలీసులు స్వల్పంగా గాయపడగా, 10–15 మందిని అదుపులోకి తీసుకున్నట్టు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు ఎలాంటి బలప్రయోగం చేయలేదని అధికారులు తెలిపారు.

రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నేతలు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఈ నిరసనలు పరీక్షల సమస్యలకు మించి రాజకీయ లక్ష్యాలతో సాగుతున్నాయని ఆరోపిస్తోంది. రానున్న రోజుల్లో ప్రభుత్వ స్పందన, వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి, మరిన్ని విద్యార్థి బృందాల భాగస్వామ్యంపైనే ఈ ఉద్యమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**సామాన్యుల ఆగ్రహమే కారణం**

నీట్ పేపర్ లీక్, పరీక్షల అవకతవకల వల్ల జీవితాలు నాశనమైన సాధారణ విద్యార్థులు, కుటుంబాలే ఈ జనప్రవాహానికి నిజమైన కారణం. నాయకుల పిలుపు కంటే మించి, వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన సామాన్యుల ఆగ్రహమే ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

# 'సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!'

అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్పీజీ ధరలు భారీగా పెరిగినా, దేశీయ వినియోగదారులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయ ఎల్పీజీ ధరలు పెరిగినప్పటికీ, దేశంలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధరను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం దేశీయ ఎల్పీజీ సిలిండర్ రిటైల్ ధర రూ.942గా కొనసాగుతోందని తెలిపారు. అయితే జూన్ 2026లో ఒక్కో సిలిండర్‌పై రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ ఉందని వివరించారు. జూలై నెలలో కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.500కు పైగా పరోక్ష సబ్సిడీ కొనసాగుతోందని చెప్పారు.

**అంతర్జాతీయ ధరలు పెరిగినా ధర నియంత్రణ**

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ఎల్పీజీ ధరలు ఒక్కసారిగా పెరిగాయని కేంద్రం తెలిపింది. ఎల్పీజీ ధరల నిర్ణయంలో కీలకమైన సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్ (సౌదీ సీపీ) ఏప్రిల్, మే నెలల్లో మెట్రిక్ టన్నుకు 780 డాలర్లకు చేరిందని జూన్‌లో 796 డాలర్లకు పెరిగిందని పేర్కొంది. ఆ అంతర్జాతీయ ధరల ప్రకారం దేశీయ మార్కెట్‌లో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.1,695 వరకు చేరుకునే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేసింది. అయితే వినియోగదారులపై ఆ భారం పడకుండా ప్రభుత్వం ధరలను నియంత్రిస్తోందని తెలిపింది.

**ఉజ్వల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం!**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న 10.5 కోట్ల మందికిపైగా వినియోగదారులకు మరింత ప్రయోజనం అందుతోందని కేంద్రం తెలిపింది. ఢిల్లీలో ఉజ్వల లబ్ధిదారులు ఒక్కో సిలిండర్‌కు కేవలం రూ.642 మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొంది. ఇందులో కేంద్రం అందిస్తున్న రూ.300 లక్ష్యిత సబ్సిడీతో పాటు రూ.500కు పైగా పరోక్ష సబ్సిడీ కూడా ఉంటుందని వివరించింది. అంతర్జాతీయ ధరల ప్రభావం నేరుగా వినియోగదారులపై పడకుండా ప్రభుత్వం భరిస్తోందని తెలిపింది.

**సరఫరాలో అంతరాయం లేదు!**

పశ్చిమాసియాలో సంక్షోభం సమయంలో హోర్ముజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాలు ఎల్పీజీ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో గతంలో దాదాపు 60 శాతం దిగుమతులపై ఆధారపడేదని పేర్కొంది. ఈ దిగుమతుల్లో దాదాపు 90 శాతం హర్మూజ్ జలసంధి మార్గం ద్వారా వచ్చేవని వివరించింది. అయితే సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు దేశీయ ఉత్పత్తిని పెంచినట్లు తెలిపింది. రోజుకు 34 టీఎంటీగా ఉన్న దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 54 టీఎంటీకి పెంచినట్లు వెల్లడించింది. అంతేకాకుండా దిగుమతుల వనరులను విస్తరించడం, నిల్వలను సమర్థంగా నిర్వహించడం, ప్రాంతాల మధ్య సరఫరాలను సర్దుబాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. మార్చి నుంచి జూన్ 2026 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 56 కోట్లకు పైగా గృహ ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేశామని, అందులో 12 కోట్లకు పైగా ఉజ్వల కుటుంబాలకు అందించినట్లు కేంద్రం తెలిపింది.

**ఎల్పీజీ కోసం వేల కోట్ల భారం**

దేశీయ ఎల్పీజీ ధరలను నియంత్రించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలకు ప్రభుత్వం భారీగా నిధులు అందిస్తోందని వెల్లడించింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.22 వేల కోట్లు చెల్లించగా.. 2025–26, 2026–27 ఆర్థిక సంవత్సరాల్లో కలిపి రూ.30 వేల కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపింది. అయితే ప్రభుత్వ రంగ చమురు సంస్థలు దేశీయ ఎల్పీజీ విక్రయాల్లో ఎదుర్కొంటున్న నష్టాలు కూడా భారీగానే ఉన్నాయని పేర్కొంది. జూన్ 30, 2026 నాటికి ఈ నష్టాలు రూ.51 వేల కోట్లకు పైగా ఉన్నట్లు వివరించింది.

**పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై స్పష్టత లేదు**

మరోవైపు అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తారా అనే ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఇంకా అస్థిరంగానే ఉన్నాయని తెలిపింది. బ్రెంట్ క్రూడ్ ధర ఏప్రిల్ 30న బ్యారెల్‌కు 122.86 డాలర్లుగా ఉండగా, జూలై 2న 68.17 డాలర్లకు తగ్గిందని కేంద్రం వెల్లడించింది. అయితే జూలై 21న మళ్లీ 92.19 డాలర్లకు పెరిగిందని తెలిపింది. భారత్ తన అవసరాల్లో 88 శాతానికి పైగా ముడిచమురును దిగుమతి చేసుకుంటుందని, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి నుంచి అంతర్జాతీయ ధరలు పెరిగాయని కేంద్రం పేర్కొంది. వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 2026లో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు తెలిపింది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం పడిందని వివరించింది.

## డీఆర్‌డీఓ మరో ఘనత..

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సుదూర లక్ష్యాలను ఛేదించగల 'కుశ' క్షిపణి (ఛా=–చూావీ) తొలి ప్రయోగాన్ని గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఈ పరీక్షను చేపట్టినట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. గగనతలంలో అత్యంత వేగంగా, ఎత్తులో ప్రయాణించే ఎలక్ట్రానిక్ లక్ష్యాన్ని అనుకరించి ఈ పరీక్ష నిర్వహించగా, 'కుశ' క్షిపణి దానిని విజయవంతంగా అడ్డగించిందని డీఆర్‌డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, మానవరహిత వైమానిక వాహనాలు (ఖూూఎ), శత్రువులకు చెందిన భారీ విమానాలను కూడా సుదూరంలోనే నాశనం చేయగల సత్తా ఈ క్షిపణి వ్యవస్థకు ఉంది.

'ప్రాజెక్ట్ కుశ'లో భాగంగా భారత వాయుసేన, నౌకాదళం కోసం ఈ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 80 కిలోమీటర్ల రేంజ్ ఎంఆర్–శామ్, 400 కిలోమీటర్ల రేంజ్ ఎస్–400 వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని 'కుశ' భర్తీ చేయనుంది. ఇప్పటికే వాయు రక్షణ వ్యవస్థలో ఉన్న బరాక్–8, ఎస్–400, ఆకాశ్ క్షిపణులకు ఇది అదనపు బలంగా నిలవనుంది. 'కుశ' క్షిపణి విజయవంతం కావడం భారత రక్షణ పరిశోధన రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇలాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కేవలం కొన్ని దేశాలకే ఉందని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇలాంటి వ్యవస్థల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం తప్పుతుందని, ఇది దేశ వాయు రక్షణ సామర్థ్యంలో ఒక పెద్ద ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ క్షిపణికి సంబంధించిన రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సహా అన్ని భాగాలను డీఆర్‌డీఓ, దేశీయ పరిశ్రమలు కలిసి అభివృద్ధి చేశాయి. రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించి, శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే



పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఈ డిమాండ్‌పై ఎలాంటి చర్చలకు, రాజీకి తావులేదని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే మీడియాతో మాట్లాడారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదు. అదే సమయంలో, సోనమ్ వాంగ్‌చుక్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టడం మాకు ఇష్టం లేదు. దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరం కాబట్టి, ఆయన తన ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం" అని డిప్కే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ దీక్ష గురువారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. కేంద్ర మంత్రులతో చర్చల విషయంపై డిప్కే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసంలో చర్చల పేరుతో మమ్మల్ని ఐదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇది సమయాన్ని వృథా చేయడమే. ఒకవైపు మమ్మల్ని చర్చలకు పిలుస్తూనే, మరోవైపు విద్యార్థులపై దారుణంగా దాడులు చేయించారు. ఇకపై ప్రభుత్వం ఏమైనా మాట్లాడాలనుకుంటే, తదుపరి సమావేశం జంతర్ మంతర్‌లోనే జరగాలి" అని ఆయన అన్నారు. ఈ ఆందోళనను రాజకీయం చేస్తున్నారన్న నడ్డా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "ఆయనకు రాజకీయాలు అంతగా నచ్చకపోతే, పదవి నుంచి తప్పుకోవచ్చు కదా? ఎన్నికల ర్యాలీలు, ఓట్లు అడిగేది వారు. మేము విద్యార్థులకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నాం" అని డిప్కే బదులిచ్చారు. సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మాట్లాడుతూ.. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మా ప్రధాన డిమాండ్. దానిపై చర్చల్లేవు. వ్యవస్థలో పైనుంచి కింది వరకు అసమర్థులు, అవినీతిపరులు తిష్ట వేయడం వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయి. వీరందరి పైన ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదు" అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యమం తమ హక్కుల కోసం పోరాడేలా ఓ తరాన్ని ప్రేరేపించిందని, ఇదే తమ అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు.

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్–ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్–2024' కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్–ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్–ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్–ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది. నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్–ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# సర్ పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

లక్షల ఓట్లు తొలగించారని, ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆయనను సంక్షేమ శాఖకు బదిలీ చేశారని విమర్శించారు. ఇప్పుడు చేస్తున్న ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. గురువారం శాసనసభ ఆవరణలో జరుగుతున్న మరమ్మతు పనులను సీఎం పరిశీలించారు. అనంతరం అసెంబ్లీ మీడి యా అడ్వైజరీ కమిటీ కార్యాలయంలో విలేకరులతో చిట్‌చాట్ చేశారు.

**ముందు ఓట్ల తొలగింపు.. తర్వాత సంక్షేమ పథకాలు**

'పేదోడి ఓటు చాలా విలువైంది. ఓటు పోతే వారి జీవితం పోతుంది. అందుకే 3వ తేదీ వరకు మా నేతలకు హైదరాబాద్ రావొద్దని చెప్పా. సర్ ప్రక్రియ ఇప్పటివరకు 70 శాతం పూర్తయ్యింది. ఇంకా 30 శాతం ఉంది.. ఇదే కీలకం. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) అత్యంత కీలక పాత్ర పోషించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలు, దళితులు, గిరిజనుల ఓట్లు పెద్దఎత్తున తొలగిపోయే ప్రమాదం ఉంది. కూలీ పనులకు వెళ్లేవారు, పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పేదలంతా దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వాళ్లే. బీఎల్ఓలు వచ్చినప్పుడు వాళ్లు ఇంట్లో లేకపోతే ఆ ఓట్లు పోయినట్టే. కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్న ఈ వర్గాల ఓట్లను తొలగించడం ద్వారా పార్టీని బలహీనపరచాలని కుట్ర జరుగుతోంది. ఓటు లేకపోతే ప్రజాస్వామ్య హక్కులు పోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నాకు రెండు ఓట్లు లేవు..**

'కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పరస్పరం సహకరించుకుంటున్నాయి. నీట్ పేపర్ లీకేజీ నుంచి ఎస్ఐఆర్ వరకు రెండు పార్టీల వైఖరి అనుమానాలకు తావిస్తోంది. వాస్తవాలు త్వరలోనే బయటపడతాయి. చట్టానికి ఎవరూ అతీతులు కారు. నాకు రెండు ఓట్లు ఉంటే బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయాలి. విచారణ చేసి తప్పు అయితే లోపల వేస్తారు. నేను స్వయంగా ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు పెట్టుకుని ఓటు కొడంగల్‌కు మార్చుకున్నా.

**కాళేశ్వరం కేసులో సీబీఐ తన పని చేసుకుంటుంది..**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సీబీఐ దర్యాప్తు కొనసాగిస్తుంది. ఎన్డీఎస్ఏ, పీసీ ఘోష్ కమిటీ నివేదికల ఆధారంగానే సీబీఐకి దర్యాప్తుకు అప్పగించాం. తప్పు చేసి ఉంటే తప్పించుకోలేరు. మేడిగడ్డ బరాజ్ గేట్లు తెరిచినా, పంప్‌హౌస్‌లు నడిచేపక్షంలో అవెందుకు కట్టారో చెప్పకుండా హరీశ్‌రావు చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్, బరాజ్‌ల నిర్మాణం, గేట్ల నిర్వహణపై నిపుణుల నివేదికలు స్పష్టంగా ఉన్నాయి. ఆ అంశాలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడకుండా కన్నెపల్లి నుంచి నీటిని తరలించాలని కొత్త రాగం అందుకున్నారు. మేడిగడ్డ బరాజ్‌లో 5 టీఎంసీల నీళ్లు ఉన్నప్పుడే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని తరలించే అవకాశం ఉంది. అదే పద్ధతి అన్నారం, సుందిళ్లలో కూడా ఉంది. ఇవన్నీ జరగాలంటే మూడు బరాజ్‌ల గేట్లు మూయాలి. అవి మూస్తే బరాజ్ కూలుతుందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. దేవాదుల ప్రాజెక్టులో అన్ని పంపులు పనిచేస్తున్నాయి..' అని రేవంత్ వివరించారు.

**జన్వాడ ఫామ్‌హౌస్ ఎవరిది?**

'ఇంటర్మీడియెట్ పరీక్షల వ్యవహారంలో 25 మంది విద్యార్థుల మరణాలకు కారణమైందని ఆరోపణలు ఎదుర్కొన్న గ్లోబ్ అరెనా సంస్థ పేరు మార్చుకుని ప్రస్తుతం 'కో ఎంప్ట్' గా చలామణి అవుతోంది. నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి నాటి గ్లోబ్ అరెనా సంస్థ చేసిన ఇంటర్ లీకేజీనే. జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజు నుంచి వచ్చిందో...ఆ ఫామ్‌హౌస్‌కు, గ్లోబ్ అరెనా సంస్థ 'రాజు'కు ఉన్న సంబంధమేంటో కేటీఆర్ చెప్పాలి. గ్లోబ్ అరెనా సంస్థ తనది కాదని కేటీఆర్ చెప్పే పక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేయాలి. వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాం. ఇప్పటికే విజిలెన్స్ ద్వారా గ్లోబ్ అరెనా ఇంటర్ లీకేజీపై విచారణ జరుగుతోంది. కేటీఆర్ ఫిర్యాదు చేస్తే సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగుతారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారి విషయంలో ప్రభుత్వం రాజీ పడదు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు. జైలుకు వెళ్తే సానుభూతి వచ్చి సీఎంలు అయ్యే పక్షంలో, ఎప్పుడో జైల్లో ఉన్న చార్లెస్ శోభరాజ్, బిల్లా రంగాలు కూడా పీఎంలు అయ్యే వాళ్లు..' అని సీఎం వ్యాఖ్యానించారు.

**'ఇందిరమ్మ' అదనపు ఖర్చు లబ్ధిదారులదే**

'పేదల ఇళ్లకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. అందుకు అనుగుణంగానే భూమి ఉన్నవారు నిర్మించుకునే ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుంది. హైదరాబాద్‌లో ఇచ్చే లక్ష ఇళ్లకు కూడా ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుంది. అదనపు ఖర్చు లబ్ధిదారులే చెల్లించాల్సి ఉంటుంది.

**సమర్థవంతంగా హైడ్రా వ్యవస్థ**

హైడ్రా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోంది. చెరువులను పునరుద్ధరించి ప్రభుత్వ భూములను కాపాడుతోంది. ఉద్యోగాల భర్తీలో మా ప్రభుత్వం రికార్డు సృష్టించింది. 55 రోజుల్లో 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. అసెంబ్లీలో ప్రశ్న అడిగితే నియామకాల జాబితాను పేర్లతో సహా వెల్లడించడానికి సిద్ధం. నోటిఫికేషన్ ఇవ్వడం, ప్రశ్నపత్రం అమ్ముకోవడం వారి విధానమైతే, నోటిఫికేషన్లు ఇచ్చి నియామక పత్రాలు ఇవ్వడం మా విధానం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయలేకపోయామని కేటీఆర్ ఒప్పుకున్నాడు. మేము ప్రక్షాళన చేయడమే కాకుండా పదేళ్ల తర్వాత గ్రూప్ --1 పరీక్షలు నిర్వహించాం..' అని ముఖ్యమంత్రి అన్నారు.

# తెలంగాణలో విద్యాసంస్థలు బంద్?!
## పలు యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం పలు విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడంతోపాటు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్? రాజీనామా చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పలు పలు యూనివర్సిటీలు రేపు జరగాల్సిన పరీక్షలు వాయిదా వేశాయి.

**త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తాం**

ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ), శాతవాహన యూనివర్సిటీ (ఎస్‌యూ), జేఎన్‌టీయూ, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ), కాళోజీ ఆరోగ్య వర్సిటీ పరిధిలో నిర్వహించే పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు ఆయా వర్సిటీలు ప్రకటించాయి. అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నామని, త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తామని ఓయూ, జేఎన్‌టీయూ, ఎస్?యూ, టీయూ, కాళోజీ ఆరోగ్య వర్సిటీ తెలిపాయి. ఈ మేరకు అనుబంధ కళాశాలలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించాయి.

**ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మూతపడే అవకాశం**

మరోవైపు పలు విద్యా సంస్థల యాజమాన్యాలు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించాయి. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సెలవుకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు సందేశాల ద్వారా తెలియజేస్తున్నాయి. బంద్ కారణంగా రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు రేపు మూతపడే అవకాశం ఉంది.




**కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి**

ఈ 24న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ప్రకటనలో కోరాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. దేశ విద్యావ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

**పెద్ద ఎత్తున నిరసనలు**

నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. మే నెలలో జరిగిన ఈ పరీక్షలో భారీ ఎత్తున అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీ జరిగినట్లు తేలడంతో విద్యార్థులు, విపక్షాలు, సామాజిక శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు.

# బాల మేధావులు భళా!
## పాఠశాల ఎన్నిక కోసం ఏకంగా ఈవీఎం తయారీ

ఆ విద్యార్థులు చదువుతున్నది కేవలం ఐదోతరగతే. కానీ వారి ఆలోచనలు మాత్రం ఐదు డిగ్రీలు చదివారేమో అన్నట్టుగా ఉన్నాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని కృత్రిమ మేధను తమ ఉపాధ్యాయుల్లో ఒకరిగా చేర్చుకుని ఏఐతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని రూపొందించారు. ఆ చిచ్చర పిడుగులు తయారుచేసిన ఆ యంత్రాన్ని చూస్తే ఎవర్రా వీళ్లు ఇంతా టాలెంటెడ్‌గా ఉన్నారు అని అనకమానరు. ఆ బాలమేధావులు సృష్టించిన ఓటింగ్ యంత్రాన్ని చూడాలంటే సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి సెయింట్ జోసెఫ్ పాఠశాలకు మనమూ వెళ్లాల్సిందే.

**పాఠశాల ఎన్నిక కోసం ఓటింగ్ యంత్రం**

పాఠశాలలో విద్యాబోధనతో పాటు ప్రపంచంతో పోటీపడే విధంగా నూతన సంస్కరణలను నేర్చుకుంటున్నారీ విద్యార్థులు. ఐదో తరగతి చదువుతున్న ఈ బాలల బృందం వినూత్నంగా పాఠశాల మంత్రివర్గ ఎన్నికల కోసం ఎలక్ట్రానిక్ ఓట్ంగ్ యంత్రాన్ని తయారుచేశారు. సికింద్రాబాద్ తిరుమలగిరి సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఈ ఓటింగ్ మెషీన్‌ను రూపొందించారు. రానున్న పోటీ ప్రపంచానికి మేధావులను తయారుచేసేలా నిర్మాణాత్మక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారీ చిన్నారులు. ఎన్నికల ఓటింగ్ యంత్రాన్ని తయారుచేయడంతో పాటు తమ పాఠశాలలోని ఆరు నుంచి పదో తరగతి వరకు ఉన్నత విలువలతో కూడిన విద్యార్థి నాయకులను ఎన్నుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



"ప్రపంచ వ్యాప్తంగా ఏఐ, రోబోటిక్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో మా పాఠశాల ఎన్నికల ఓటింగ్ కోసం ఈ ఈవీఎంను రూపొందించాం. విద్యార్థులమంతా గ్రూప్‌గా ఏర్పడి దీనిని తయారు చేశాం. ఈ యంత్రంపై కొన్ని స్విచ్?లను అమర్చాం. వాటిపై అభ్యర్థుల పేర్లు ఉంటాయి. ఓటు వేసేందుకు లిమిట్? స్విచ్?పై ప్రెస్? చేయాల్సి ఉంటుంది. అప్పుడు ఓ బజర్? మోగుతుంది. సంబంధిత డేటా ఇంటర్నెట్ ద్వారా గూగుల్ షీట్లలో నిక్షిప్తమవుతుంది. మాకు ఇంత మంచి అవకాశం కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు"– విద్యార్థులు

హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం : విద్యార్థులు తమ నైపుణ్యాలతో మరోసారి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైకేల్ డిసౌజా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మేధను ఈ ఓటింగ్ మెషీన్‌లో ఉపయోగించడం ఎంతో గర్వకారమని దీని ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే గొప్ప ఆవిష్కరణలు చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు ఈ చిన్నారులను ప్రశంసిస్తున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే ప్రతి ఒక్కరూ అద్భుతాలు సృష్టించవచ్చని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు నిరూపిస్తున్నారు.

"మా పాఠశాల విద్యార్థులు సొంతంగా ఈవీఎం యంత్రాలు తయారు చేసి స్కూల్ కేబినెట్ ఎన్నికలకు సిద్ధమవ్వడం నిజంగా గర్వకారణంగా ఉంది. విద్యార్థులు చేసిన ఈ వినూత్న ఆలోచన నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. వారు రూపొందించిన ఈవీఎం యంత్రం ద్వారా తమ కేబినెట్ నాయకుడిని ఎన్నుకుని ప్రజాస్వామ్యం అనే భావనను అర్థం చేసుకున్నందుకు నేను సంతోషిస్తున్నాను. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడానికి కృషి చేస్తున్నాం"– మైకేల్ డిసౌజా, ప్రధానోపాధ్యాయుడు

## రైతులు వరి సాగుపై పునరాలోచించాలి

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా ఎల్-నినో కంటింజెన్సీ ప్రణాళికపై ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ రోజు (గురువారం) సచివాలయంలో జిల్లాల వారీగా వచ్చిన సూచనలు, ప్రస్తుత ఎల్-నినో పరిస్థితులు, రానున్న నెలల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ల ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం వచ్చే నెలలో కూడా ఎల్-నినో పరిస్థితులు కొనసాగనున్నాయని, సెప్టెంబర్ నాటికి దాని తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, డిసెంబర్ నాటికి తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్‌తో పాటు రబీ సీజన్‌పై కూడా దీని ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక వంటి ఎగువ రాష్ట్రాల్లో కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు నమోదు కాకపోవడంతో అక్కడి నుంచి గోదావరి, కృష్ణా నదులకు పెద్దఎత్తున వరదలు వచ్చే అవకాశాలు కనిపించడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 23 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, ఒకటి రెండు జిల్లాలు మినహా ఎక్కడా సాధారణ వర్షపాతం నమోదు కాలేదని తెలిపారు. గత రెండు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగు చేయాలని నిర్ణయించుకోవద్దని స్పష్టం చేశారు. భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్నాయని, బోరుబావుల కింద కూడా వరి సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ఉన్న నీరు ప్రధానంగా తాగునీటి అవసరాలకే సరిపోయే పరిస్థితి ఉందని, ప్రతి జిల్లాలోని ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వ సామర్థ్యంపై మండలాల వారీగా రైతులకు నిరంతరం సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది రైతులు ఇంకా వర్షాలు పడతాయనే ఆశతో వరి సాగు చేయాలని భావిస్తున్నారని, వారికి వాస్తవ పరిస్థితులను పూర్తిగా వివరించి ఎలాంటి నష్టాలు జరగకుండా అవగాహన కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంతో పోలిస్తే ఈ సీజన్‌లో దాదాపు 23 శాతం మేర సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిన విధంగానే ప్రతి మండలానికి, ప్రతి గ్రామానికి కూడా ప్రత్యేక అధికారులను నియమించే అంశంపై కలెక్టర్లతో చర్చించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు మంత్రి సూచించారు. ఈ అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయిలో రైతులందరికీ ఎల్-నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలు, నీటి లభ్యత, ప్రభుత్వ సూచనలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని ఆయా జిల్లాల పరిస్థితులకు అనుగుణంగా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఆ సూచనలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి రాష్ట్రస్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి గారికి అందజేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, సహకార శాఖ కమిషనర్ రాహుల్ రాజ్, హార్టికల్చర్ ఎండీ యాస్మిన్ బాషా, కర్నాటి వరుణ్ రెడ్డి, భారత వాతావరణ శాఖ , ఇక్రిశాట్, క్రిడా, ఐఐఎంఆర్, ఎస్.ఎల్.బి.సి, నాబార్డు, నేషనల్ సీడ్ కార్పొరేషన్ తదితర సంస్థల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## బీజేపీ పతనానికి నాంది

-మొదటిపేజీ తరువాయి

హన్మకొండలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్?లో పలు అంశాలపై మాట్లాడారు. దేశ రాజధానిలో యువత చేస్తున్న ఉద్యమం తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తుందని కేటీఆర్? తెలిపారు. నాయకుడు లేకుండానే యువత స్ఫూర్తివంతమైన ఉద్యమం చేస్తుందన్నారు. దిల్లీ ఉద్యమంతో మోదీ ప్రభుత్వం అతిపెద్ద సవాల్ ఎదుర్కొంటోందన్న కేటీఆర్ బీజేపీ ప్రభుత్వం ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే పెట్టుకుందని తెలిపారు. మోదీపై యువత తీవ్ర వ్యతిరేకత, అసహనంతో ఉన్నారని అన్నారు. బీజేపీ పతనానికి నాంది పడిందని మోదీని దేవుడు అన్నోళ్లే తిరుగుబాటు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.


**పగలు కాంగ్రెస్, రాత్రి బీజేపీతో సీఎం రేవంత్‌రెడ్డి**

దేశంలోనే దిక్కు లేకుండా పోయేపరిస్థితి బీజేపీకి ఎదురవుతోందని, ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చే పరిస్థితి ఎక్కడుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోదీపై మాట్లాడే దమ్ము ఎక్కడుందని నిలదీశారు. తోటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు దిల్లీ వెళ్లి మోదీ ఇంటిముందు ధర్నా చేస్తే రేవంత్ రెడ్డి కనీసం రాజ్ భవన్ ముందు కూడా ఆందోళన చేయకుండా కొడంగల్?లో చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్ తో రాత్రి బీజేపీతో ఉంటాడని, బీజేపీ ఎంపీల కార్లలో వెళ్లి రేవంత్ రెడ్డి అమిత్ షాతో సమావేశాల్లో పాల్గొంటున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి దిల్లీ కాంగ్రెస్?కి ఒక మూట ఇస్తే బీజేపీకి రెండు మూటలు పంపుతున్నాడని విమర్శించారు.

**ఏ పార్టీతో పొత్తు ఉండదు**

వచ్చే ఏడాది తన పాదయాత్ర ఉంటుందన్న కేటీఆర్ ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్?ను సీఎం చేయడమే తన ఎజెండా అన్నారు. సీఎం పదవి వారసత్వ హక్కు కాదని, తనకు ఎలాంటి భ్రమలు లేవన్నారు. ఈ సారి రైతులు, యువత, మహిళలను తమవైపు ఆకర్షించేలా పార్టీ కార్యాచరణ ఉంటుందని ఆగస్టు 10 తర్వాత పార్టీ సంస్థాగత బలోపేతం చేపడతామన్నారు.

## మొబైల్ రికవరీలో తెలంగాణలో మొదటి స్థానం ఆ జిల్లాదే?



ప్రస్తుతం ఈ డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికీ జీవితంలో సెల్‌ఫోన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. అలాంటిది చోరీకి గురైతే ఆ మనోవేదన అంతాఇంతా కాదు. ఖరీదు విషయం పక్కన పెడితే షార్ట్ ఫిల్మ్, విలువైన సమాచారం విషయంలో బాధితుల ఆందోళన అంతాఇంతా కాదు. అతి సున్నితమైన సమాచారం బయటకు వచ్చే అవకాశాలు లేకపోలేదు. గతంలో అయితే సాంకేతికత లేమి కారణంగా వెతకడం పోలీసులకు తలనొప్పిగా ఉండేది. కేంద్రం తీసుకొచ్చిన సీఈఐఆర్? విధానంతో రికవరీ సులభతరంగా మారింది. మొబైల్ ఫోన్ల రికవరీలో 76.8 శాతంతో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వరుసగా మూడోసారి మొదటి స్థానంలో నిలిచింది. ఇటీవలే రూ.13 లక్షల విలువైన 90 సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

**టెక్నికల్ సాయంతో ఫిర్యాదు**

మొబైల్ పోయిన వెంటనే చాలా మంది తిరిగి దొరకదనే భావనతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనకాడుతుంటారు. అయితే సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులో వచ్చినప్పటి నుంచి పరిస్థితి మారింది. ఎవరిదైనా ఫోన్ పోయినా, చోరీకి గురైన దాని ఐఎంఈఐ నంబర్?తో పాటు ఎప్పుడు, ఎక్కడ పోయింది సెల్?ఫోన్? కంపెనీ పేరు, తదితర వివరాలను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్? (సీఈఐఆర్?) పోర్టల్?లో నమోదు చేస్తారు. సిమ్ బ్లాక్ చేస్తారు. అందులో కొత్త సిమ్? వేసి వినియోగించినప్పుడు ఆ సెల్‌ఫోన్‌ను గుర్తించే అవకాశం ఉంటుంది. ఈ విధానాన్ని సమర్థంగా వినియోగిస్తున్న సిరిసిల్ల జిల్లా పోలీసులు వందలాది మొబైళ్లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారు.

**దాదాపు 2,531 ఫోన్ల గుర్తింపు**

పోగొట్టుకున్న ఫోన్ల రికవరీలో జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నారు. నాలుగేళ్లలో సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదుల మేరకు సాంకేతిక నైపుణ్యంలో ఇప్పటివరకు 2,531 ఫోన్లను గుర్తించి యజమానులకు అందజేశారు. 76.8 శాతం రికవరీ చేశారు. దీంతో బాధితుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పోలీసుల సేవలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# రణ్‌వీర్ సింగ్ 'ప్రళయ్'లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్

## కొత్త జోడీపై పెరిగిన ఆసక్తి



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, ఎమోషన్స్ కలగలిపిన కథతో రూపొందుతున్న ఈ సినిమా గురించి వస్తున్న తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. తదుపరి షూటింగ్ షెడ్యూల్ కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రణ్‌వీర్ సింగ్ -- కళ్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్ నిజమైతే, ఇది దక్షిణాది -- బాలీవుడ్ కలయికలో మరో ఆసక్తికర జోడీగా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త జంట వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే అధికారిక ప్రకటనతో పాటు సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# జబర్ధస్త్ బ్యూటీకి బిగ్ బాస్ ఆఫర్.. ఆమె స్పందన ఏంటి?




జబర్దస్త్ కామెడీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి సత్యశ్రీ ప్రస్తుతం సినిమాల్లో వరుస అవకాశాలతో బిజీగా ఉన్నారు. టెలివిజన్‌కు దూరంగా ఉంటూ వెండితెరపై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, కెరీర్ ఎంపికలు, అలాగే బిగ్‌బాస్ ఆఫర్‌ను ఎందుకు తిరస్కరించారనే విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జబర్దస్త్ తర్వాత సినిమాల్లో మంచి అవకాశాలు రావడంతో టెలివిజన్‌లో తక్కువగా కనిపిస్తున్నానని సత్యశ్రీ తెలిపారు. కెరీర్ ప్రారంభంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని స్వీకరించినప్పటికీ, ఇప్పుడు మాత్రం పాత్రల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నానని చెప్పారు. ఇప్పుడు నేను ఉన్న దశలో నా ఇమేజ్, రెప్యుటేషన్‌ను దృష్టిలో పెట్టుకుని పాత్రలు ఎంచుకుంటున్నాను. గ్లామర్ ఉన్నంతవరకు మంచి అవకాశాలను సెలెక్టివ్‌గా చేయాలనుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటించిన సత్యశ్రీ, హీరో నవీన్ పొలిశెట్టి గురించి కూడా ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సెట్స్‌లో నవీన్ ఎప్పుడూ పనిపైనే దృష్టి పెట్టే వ్యక్తి అని, ప్రతి క్షణం సినిమా గురించే ఆలోచిస్తుంటారని చెప్పారు. నవీన్ గారితో మాట్లాడింది చాలా తక్కువ. కానీ ఆయన పని చేసే విధానాన్ని దగ్గరగా చూసే అవకాశం వచ్చింది. 'జాతిరత్నాలు' సమయంలోనే మరో సినిమాలో కలిసి పని చేద్దామని ఆయన చెప్పారు. ఆ మాటను నిలబెట్టుకుని 'అనగనగా ఒక రాజు'లో అవకాశం ఇవ్వడం నాకు చాలా ఆనందంగా అనిపించింది" అని సత్యశ్రీ తెలిపారు. ఇటీవల బిగ్‌బాస్ తెలుగు సీజన్-10 కోసం సత్యశ్రీకి ఆఫర్ వచ్చిందనే వార్తలపై కూడా ఆమె స్పందించారు. ఆ వార్తల్లో నిజం ఉందని, కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.నాకు బిగ్‌బాస్ నుంచి ఆఫర్ వచ్చింది. కానీ నేను మా కుటుంబ బాధ్యతలను చూసుకుంటున్నాను. అమ్మానాన్నలను అంతకాలం వదిలి వెళ్లడం నాకు సాధ్యం కాదు. వారికి తోడుగా ఉండాల్సిన బాధ్యత నాదే. అందుకే ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించాను అని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరికీ కుటుంబం ఉంటుందని, కానీ చాలామందికి వారి బాధ్యతలు పంచుకునే వారు ఉంటారని, తన పరిస్థితి మాత్రం భిన్నమని సత్యశ్రీ వివరించారు. అందుకే కెరీర్ కంటే కుటుంబానికే ప్రాధాన్యం ఇచ్చానని స్పష్టం చేశారు.




# క్రేజీ టాక్.. నందమూరి హీరోను లైన్‌లో పెట్టిన పరశురాం!

సోలో, గీత గోవిందం, సర్కారు వారి పాట ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు టాలీవుడ్ డైరెక్టర్ పరశురాం. ఈ క్రేజీ డైరెక్టర్ 2024లో వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఇప్పుడు పరశురాం కొత్త సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ సారి నందమూరి హీరోతో సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడన్న న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. ఇంతకీ ఎవరా హీరో అనే కదా మీ డౌటు.. పటాస్ హీరో నందమూరి కల్యాణ్ రామ్. తాజా టాక్ ప్రకారం పరశురాం ఇప్పటికే కల్యాణ్ రామ్‌కు ఓ ఐడియాను చెప్పాడట. కల్యాణ్ రామ్‌కు పరశురాం చెప్పిన బేసిక్ ఐడియా నచ్చిందట. ఈ క్రమంలో పరశురాం పూర్తి స్థాయిలో స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నాడని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం కల్యాణ్ రామ్ అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న మల్టీ స్టారర్‌తో బిజీగా ఉన్నాడు. వెంకటేశ్, కల్యాణ్ రామ్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరతే ఈ మూవీ పూర్తయిన తర్వాత కల్యాణ్ రామ్, పరశురాం సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశమున్నట్టు సమాచారం. క్లాస్, మాస్ టచ్‌తో మంచి సందేశాన్ని జోడిస్తూ.. ఎంటర్‌టైన్ చేసే ప్రయత్నం చేయడంలో ఎప్పుడూ ముందుంటాడు పరశు రాం. మరి ఈ సారి కల్యాణ్ రామ్‌తో ఎలాంటి సబ్జెక్టును రెడీ చేశాడనేది ఆసక్తి నెలకొంది. దీనిపై రాబోయే రోజుల్లో కొత్త అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.



# 'టాక్సిక్'పై నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు.. ఇది పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక చిత్రం

కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే, ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223